# ఒక 'గుండు' కథ

"నాకు గుండు చేయించుకోవాలని ఉంది"

'తానేమైనా తప్పుగా విన్నాడా' అన్న అనుమానం తలెత్తగా "ఆఁ.. ఏమిటి?" అడిగాడు సుబ్బారావు.

"నేను గుండు చేయించుకోవాలనుకుంటున్నాను" సారాంశంలోని అర్థం చెడకుండా వాక్యాన్ని మార్చి చెప్పింది సుందరి.

"ఆఁ!!" ఆశ్చర్యంతో నిలవు గుడ్లు పడ్డాయి సుబ్బారావుకి.

నల్లత్రాచుని తలపింపజేసే తన వాల్జడని వయ్యారంగా ముందుకు వేసుకుంటూ "ఎందుకంత ఆశ్చర్యం?" అడిగింది సుందరి.

ఆశ్చర్యం కాకమరేమిటి? ఎప్పుడైనా వెంకటేశ్వరస్వామికి తలనీలాలు సమర్పించమంటే గగ్గోలుపెట్టే సుందరి, తల నుండి నాలుగు వెంట్రుకలు రాలిపడినా సునామీ వచ్చినంత రాద్ధాంతం చేసే సుందరి.. ఇలాంటి ప్రకటనలు చేయడం ఎవరికైనా విడ్డూరం కలిగించక మానదు.

సుబ్బారావు సంపాదనలో పావు భాగాన్ని తన కురుల పోషణకు ఖర్చు చేస్తుంది సుందరి. కేశాలు సమృద్ధిగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు ఏఏ ఆహార పదార్థాలలో లభిస్తాయో తెలుసుకుని వాటిని క్రమం తప్పక ఆరగించడం, ఏఏ తలనూనెలు వాడితే జుట్టు ఏపుగా పెరుగుతుందో అవి లీటర్లకు లీటర్లు రాసుకోవడం.. ఇత్యాదులన్నీ తు.చ. తప్పక ఆచరిస్తూ తన కేశాలను ఎంతో శ్రద్ధగా కాపాడుకునే సుందరి ఇలా గుండు చేయించుకుంటానంటూ స్టేట్‌మెంట్ ఇవ్వడం వింత గొలుపుతోంది సుబ్బారావుకి.

ఆ మధ్య సుందరి-సుబ్బారావుల ద్వితీయ పుత్రరత్నానికి ఒంట్లో విపరీతమైన జబ్బు చేసింది, పిల్లవాడు దక్కుతాడో, దక్కడోనని భయంవేసిన విపత్కర పరిస్థితిలో ఇంటిల్లిపాదీ కొండకొచ్చి గుండు కొట్టించుకుంటామని ఆపద మొక్కులవాడికి అర్జంటుగా మొక్కేసుకున్నాడు సుబ్బారావు.

వడ్డీకాసులవాడు చల్లగా చూడ్డంతో గండం గట్టెక్కి కుర్రాడు బ్రతికి బయటపడ్డాడు. వెంటనే కుటుంబ సమేతంగా తిరుపతి బయలుదేరాడు సుబ్బారావు.

క్షవరానికి టిక్కెట్స్ కొనుక్కుని కళ్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారందరూ. కానీ సుందరి మాత్రం 'ససేమిరా' అంటూ భీష్మించుకు కూర్చుంది.

మొక్కుబడి ఎగేయడం అరిష్టమని, అందువలన కుర్రాడికి రోగం తిరగబెట్టే ప్రమాదముందని, ఈ ఒక్కసారికీ మొక్కుబడి తీర్చుకొమ్మని కాళ్లావేళ్లాపడి, గడ్డం పుచ్చుకుని.. ఇలా నానా రకాలుగా బ్రతిమాలాడు సుబ్బారావు.

అతనే కాదు, మిగిలిన కుటుంబ సభ్యులు కూడా ఎంతగానో నచ్చచెప్పారు. సుందరి వింటేగా! తనకు అత్యంత అందాన్ని సమకూర్చి పెట్టే ఆ అలకల్ని త్యాగం చేసేది లేదని నిక్కచ్చిగా చెప్పేసింది.

జరుగుతున్న ఈ హంగామా అంతా తిలకించిన క్షురకుడు మధ్యే మార్గంగా ఓ సూచన చేశాడు.

"మేడం గారికి ఇష్టంలేకపోతే వదిలేయండి సార్. జుట్టు మొత్తం ఇవ్వకపోయినా పరవాలేదు.. మూడు కత్తెరలిచ్చినా చాలు. ఆపద మొక్కులవాడు అడ్జస్టయిపోతాడు" అంటూ పళ్లికిలించాడు.

ఈ ఐడియా ఏదో బాగున్నట్లనిపించింది సుబ్బారావుకి.

మురిపించుకొని, మురిపించుకొని మూడు కత్తెరలివ్వడానికి ఒప్పుకుంది సుందరి.

తలలో మూడు చోట్ల నుండి సరిగ్గా పుంజీడు వెంట్రుకల చొప్పున లెఖ్ఖపెట్టి మరీ కత్తిరించాడు క్షురకుడు.

తాను సమర్పించిన డజను కేశాలను తలుచుకుని మూడు రోజులపాటు కుళ్ళి, కుళ్లి ఏడ్చింది సుందరి.

అదంతా గుర్తుకొచ్చిన సుబ్బారావు ఇంత హఠాత్తుగా ఆమెకీ విపరీత బుద్ధి ఎందుకు పుట్టిందో అర్థం కాక జుట్టు పీక్కున్నాడు.

"ఇంతకీ నేను చెప్పిన దానికి ఒప్పుకున్నట్లేనా?" సుందరి ప్రశ్నతో ఇహలోకంలోకి వచ్చి పడ్డాడు సుబ్బారావు.

"అదేంటి సుందూ.. నీ అందాన్ని ద్విగుణీకృతం చేసేది పొడవాటి నీ కేశపాశాలే కదా! ఏడుకొండలవాడి మొక్కుబడి తీర్చుకొమ్మంటేనే కాదుకూడదని మొండికేస్తివి. మరి.. ఇప్పుడు?" బోలెడు అయోమయాన్ని పోగేసుకుని అడిగాడు సుబ్బారావు.

"అప్పుడు సంగతి వేరు. కానీ ఇప్పుడు బోడి గుండు ఫ్యాషన్"

అదిరిపడ్డాడు సుబ్బారావు. స్త్రీలు మొక్కుబడుల కోసం గుండు చేయించుకోవడం సర్వసాధారణం. కానీ ఫ్యాషన్ పేరిట కురులు త్యాగం చేయాలనుకుంటున్న తన భార్యలాంటి ఆడవాళ్ళు ఎక్కడన్నా ఉంటారా?

"అదేంటి సుందూ.. ఎన్ని ఫ్యాషన్స్ మారినా, కట్టుబొట్టులో ఆధునికత పెరిగినా, అనాదిగా ఆడదాని అందాన్ని ఇనుమడింపజేసేది తీర్చిదిద్దినట్లుండే తలకట్టేకదా!" సుబ్బారావులోని సందేహాల సంపద ఎంత తోడినా తరగడం లేదు.

సుందరి చిద్విలాసంగా నవ్వింది.

"అది ఒకప్పటి మాట. ఇప్పుడు చక్కని, నున్నని బోడిగుండే ఫ్యాషన్" అంటూ కొందరు గుండు చేయించుకున్న ప్రముఖుల పేర్లు ఉదహరించింది.

వాళ్లల్లో ఆడవారూ ఉన్నారు, మగవారూ ఉన్నారు.

ఆమెకు గల అపారమైన పేపర్ నాలెడ్జ్‌కి విస్తుపోయాడు సుబ్బారావు. వాళ్ళు గుండు కొట్టించుకోవడం వెనుక రకరకాల కారణాలున్నాయి. అయినా వారు సెలబ్రిటీస్. వారితో ఈమెకు పోలిక ఏమిటి? విడ్డూరం కాకపోతేనూ...

ఆ మాటే సుందరితో అన్నాడు. కానీ ఆమె ఒప్పుకోలేదు.

"వారు ఎందుకోసం గుండు చేయించుకున్నా సరే వార్తల్లో వ్యక్తులయ్యారు. 'గుండు' వాళ్లకి చాలా పాపులారిటీని తెచ్చిపెట్టింది. ఇంతకాలం ఈ వీధి మొత్తా

కె.కె.భాగ్యశ్రీ

నికి 'వాలుజడ సుందరి'గా పాపులర్ అయ్యాను. కానీ ఈ మధ్య మన ఎదురింటి వెంకటలక్ష్మి జడ నా జడ కంటే ఒక ఇంచి పెరగడంతో ఆ క్రెడిట్ దానికి దక్కింది. నేను దానికన్నా పాపులర్ అవ్వాలంటే కొత్తగా ఏదన్నా చేయాలి. అందుకే ఈ ఆలోచనా" చెప్పింది సుందరి తనను తాను సమర్థించుకుంటూ.

తాపట్టిన కుందేటికి మూడే కాళ్లని వాదించే వాళ్లతో ఎక్కువసేపు మాట్లాడ్డం కూడా మూర్ఖత్వమే ననిపించింది సుబ్బారావుకి.

తాను వద్దన్నా ఆమె తలుచుకున్నది చేయకమానదు. అనుభవాలే ఆమెకు గుణపాఠం నేర్పిస్తాయని నోరుమూసుకుండిపోయాడు.

* * *

అనుకున్నట్లుగానే బ్యూటీపార్లర్‌కెళ్లి నున్నగా గుండు చేయించుకుంది సుందరి.

తోమిన ఇత్తడి తపేళాలా తళతళలాడే ఆమె గుండును కాంచిన వారందరూ అది మొక్కుబడిగా భావించి భక్తి ప్రపత్తులతో చూసేవారామెని.

కానీ అది ఆ బాపతుకు చెందినది కాదని నేటి ట్రెండ్‌కు అనుగుణంగా సుందరికి ప్రకోపించిన పైత్యమని అర్థం చేసుకొని ఆమెను వింతగా చూడ్డం మొదలుపెట్టారు.

పదిమందీ చూసే వివిధ రకాల చూపులకు తట్టుకోలేని సుబ్బారావు అలా గుండు కనబడేలా తిరగకుండా తలకు ఏదైనా స్కార్ఫ్‌లాంటిది చుట్టుకోమని, లేకపోతే బయటకెళ్ళినప్పుడు టోపీ పెట్టుకోమని సలహా ఇచ్చాడు.

"నేను గుండు చేయించుకున్నదే పబ్లిసిటీ కోసం. తద్వారా పాపులారిటీ వస్తుందని నా ప్లాన్. మళ్లీ దాన్ని కప్పి ఉంచమని బోడి సలహాలిస్తారేంటి?" అంటూ రుసరుసలాడింది సుందరి.

పిల్లలకి కూడా తల్లి వైఖరి మింగుడు పడడం లేదు. తోటి స్నేహితులు దాని గురించే చర్చించుకోవడం భరింపశక్యం గాకుండా ఉంది వారికి.

కాని అవన్నీ తలకెక్కే స్థితిలో లేదు సుందరి.

కొద్ది రోజుల్లో ఆమె కోరుకున్న 'ప్రాముఖ్యం' వచ్చి పడింది.

'వాలుజడ సుందరి'గా కీర్తి గడించిన ఆమె ఇప్పుడు 'బోడి గుండు సుందరి'గా ఖ్యాతి కెక్కింది.

అటువంటి తరుణంలో...


అనుకోకుండా ఉరమని పిడుగల్లే దిగబడ్డాడు సుందరి తమ్ముడు సూర్యప్రకాశం సతీ, సుతుల సమేతంగా.

కాలింగ్ బెల్ మ్రోగగానే తలుపు తీసిన సుందరిని చూసీ చూడగానే 'బేర్'మన్నాడు సూర్యప్రకాశం.

తమ్ముడొచ్చిన ఆనందంలో తల మునకలుగా ఉన్న సుందరి అతడలా ఏడవడంతో తెల్లబోయింది.

"ఏమైందిరా సూరీ.. ఎందుకలా ఏడుస్తున్నావు?" అడిగింది అయోమయంగా.

"ఇంకా ఏం జరగాలక్కా.. ఇంత ఘోరం జరిగితేనూ! ఇది ఎలా జరిగింది? నాకు వెంటనే ఎందుకు కబురు చేయలేదు? ఇంత చిన్న వయసులో ఆ భగవంతుడు నీకెంత శిక్ష విధించాడు..? ఇంత కష్టాన్ని ఎలా తట్టుకుంటున్నా



వక్కా" శోకాలు తీస్తూ గుండెలు బాదుకుంటున్న అతడిని వారిస్తూ "ఏం కొంప మునిగిందని అలా రాగాలు తీస్తున్నావు?" అసహనంగా అడిగింది సుందరి.

అతడు ఏదో చెప్పబోతూ సుందరి వెనుగ్గా నిలబడిన సుబ్బారావును చూస్తూనే బిగుసుకుపోయాడు ఏదో భూతాన్ని దయ్యాన్ని చూసినట్లుగా.

కాస్సేపటికి తేరుకుని "హుఁ.. అంతా నా భ్రమక్కా.. బావగారు ఇంకా సజీవంగా నా కళ్ల ముందు కదలాడుతున్నట్లుగానే ఉంది" అన్నాడు సూర్యప్రకాశం విరక్తిగా నవ్వుతూ.

సుబ్బారావు ముఖం కందగడ్డలా తయారైంది. బావమరిదిని పట్టుకు నాలుగు తన్నాలంత కోపం కలిగింది.

"భ్రమేంటి నా పిండా కూడు. నేను దుండుముక్కలా నీ ఎదుటుంటేనూ" అన్నాడు కోపంతో ధుమధుమలాడే వదనంతో.

"అదుగో.. బావ మాటలు కూడా వినిపిస్తున్నాయే అక్కా. కోరికలు తీరకుండాపోతే దయ్యాలయి మన మధ్యనే తిరుగుతారట"

"పళ్లు రాలగొడతాను జాగ్రత్త. ఎవడురా చచ్చి దయ్యమైనది? నిక్షేపంలా ఉన్న నన్ను దయ్యమంటావా?" ఉక్రోషంగా అరిచాడు సుబ్బారావు.

తను చూస్తున్నది సాక్షాత్తు సుబ్బారావునేనని అర్థమైన సూర్యప్రకాశం "అయ్యో బావా! నువ్వు బ్రతికే ఉన్నావా.. మరి అక్క?" క్వశ్చన్ మార్క్ ఫేస్ పెట్టాడు.

"ఏం? మీ అక్కకేం మాయరోగం? గుండ్రాయిలా దుక్కలా ఉంటేనూ!" మళ్లీ అరిచాడు సుబ్బారావు.

"అది కాదు బావా.. అక్క ఇలా గుండు కొట్టించుకుంటేనూ వేరే ఏదో అనుకున్నానులే" అసలు విషయం చల్లగా వెళ్లగ్రక్కాడు సూర్యప్రకాశం.

నసాళం అంటింది సుబ్బారావుకి. అతడేమంటున్నాడో అర్థం అయ్యాక జీవితం మీదే విరక్తి కలిగింది.

"అలా ఎందుకనుకోవాలి? ఏ మొక్కుబడో అనుకుని చావచ్చుగా" గయ్ఁమంటూ చిందులు తొక్కాడు.

సూర్యప్రకాశం ముసిముసిగా నవ్వుతూ "అక్క సంగతి నాకు తెలియదా! మొక్కుబడి అంటేనే ఆమడ దూరం పరిగెడుతుంది" అన్నాడు.

చేసేదిలేక వెర్రిగా నవ్వుతూ "ఒకవేళ నేను పోయానే అనుకో. మీ అక్కయ్య ఇలా చేస్తుందా! దానికి నాకన్నా దాని వెంట్రుకలే ముఖ్యం కదా!" అన్నాడు సుబ్బారావు ఉడుకుమోత్తనాన్ని దిగమింగుకుంటూ.

"ఏ సంప్రదాయవాదులో, సదాచార సంపన్నులో అక్కనీ విధంగా తయారు చేశారేమోనని హడలిచచ్చా బావా!" సూర్యప్రకాశం ముఖం తేటపడింది.

"మీరు మరీనూ. వాడిని వీధిలో నిలబెట్టి ఆ పనికిమాలిన కబుర్లేంటి?" మొగుడ్నొక్క కసురు కసిరి తమ్ముడిని, మరదల్ని ఇంట్లోకి ఆహ్వానించింది సుందరి.

ఆమె మరదలు, మేనకోడలు ఆమె అవతారాన్ని చూసి గుసగుసలుపోతూ . గుంభనంగా నవ్వుకోవడం సుబ్బారావు కంటపడింది.

ఈ రభసకంతా కారణమైన సుందరంటే పీకల్దాకా కోపమొచ్చింది.

'దీని బోడిగుండు బొప్పికట్టా' అని మనసులోనే శాపనార్థాలు పెట్టుకోవడం మినహా మరేమీ చేయలేకపోయాడు సుబ్బారావు.

"నువ్వేన్ని చెప్పు అక్కా! నిన్నిలా చూస్తుంటే నాకు ఏదోలా ఉంది. పరిచయంలేని వేరే వ్యక్తిని చూస్తున్నట్లుగా ఉంది. చిన్నప్పుడు మన ఎదురింటి బోడిగుండు బామ్మగార్ని మనం ఎంతలా వెక్కిరించేవాళ్లమో గుర్తులేదూ" భోజనాలైన తరువాత అందరూ తీరుబడిగా కూర్చున్నప్పుడు మందలించాడు సూర్యప్రకాశం.

"అలా పెట్టుగడ్డి. ఫ్యాషన్ అంటూ నా ప్రాణాలు తీసి మరీ గుండు కొట్టించుకుంది. ఆఫీస్‌లోనూ, బయట కూడా ఒకటే ఎత్తిపొడుపులు, అవహేళనలు. మొక్కుబడి నిమిత్తం గుండు కొట్టించుకుంటే ఎవరూ ఏ కామెంట్ చేయరు. కానీ ఫ్యాషన్ అంటూ ఇదిలా చేయడం నాకు నచ్చలేదు" అవకాశం దొరికింది కదాని రెచ్చిపోయాడు సుబ్బారావు.

ఇలాంటి దూషణ, భూషణ, తిరస్కారాలకు అతీతంగా ఉన్నట్లు సుందరి చిరునవ్వు నవ్వుతూ ఉండిపోయింది.

తామెన్ని చెప్పినా ఆమె వినదని అర్థమైన బావమరుదులిద్దరూ మరి నోరు మెదిపితే ఒట్టు.

* * *

మొదట గుండు బాగానే ఉందనిపించినా రాన్రాను ఏదో తెలియని అసౌకర్యంగా అనిపించసాగింది సుందరికి. తరుచుగా బుర్ర మీద వెంట్రుకలు గీయించుకుంటే మంట పుడుతోంది.

రోళ్లు పగలేసే రోహిణి ఎండలు కావడంతో గుండుమీద అచ్ఛాదన లేకుండా బయటకెళితే గుండు ఎర్రగా కాలి మంటపెడుతోంది.

అవతలివతలికి వెళ్లినప్పుడు కాకులు అదే రాతిబండో, అరమగ్గిన జామపండో అని భ్రమించి నెత్తి మీద తన్నడం మొదలెట్టాయి.

ఇరుగు పొరుగువారు ఆమె గుండు గీయించిన తొలి రోజుల్లో ఏదో ప్రత్యేకతనాపాదించినా.. ఆమె



## మేడమ్ సుస్మిత!

సుస్మితా సేన్ ఎంతో ఇష్టంగా నటించి, నిర్మించాలనుకుంటున్న చారిత్రాత్మక చిత్రం 'రాణీ లక్ష్మీబాయి'. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందోగానీ చిత్ర రచయితలు మాత్రం అలా అలా మారిపోతూనే వున్నారట. ఆయా రైటర్స్ రాస్తున్న స్క్రిప్టులు సుష్ మేడమ్‌గారిని ఓ పట్టాన నచ్చడం లేదట. చరిత్రలో జరిగిన ఇతివృత్తాన్ని ఇంకెంత మార్చి రాయాలి? అలాంటప్పుడు అది చారిత్రాత్మక సినిమా ఎలా అవుతుంది? అని ముక్కున వేలేసుకుంటున్నారు సినీ జనాలు.

గుండుమీద జోక్స్ వేయనారంభించారు.

పూలు అమ్మే పాపాయమ్మ ఆ ఇంటి ఇరుపైళ్లకి కూడా రావడం మానేసింది. దేవుడి పూజకి పూలులేక అల్లాడిన సుందరి ఆమెను దొరక పుచ్చుకుని 'ఎందుకు రావడం లేద'ని నిలదీసింది.

పాపాయమ్మ వంకరగా నవ్వి "ఇదివరకంటే పూజతోపాటు తలలో ముడుచుకునేందుకు కూడా బోలెడు పూలు కొనేవారు. ఇప్పుడలా కాదుగా. బోడి గుండులో పూలెలా పెట్టుకుంటారు? నాకేం గిట్టుబాటు అవుతుందీ!" అంటూ దీర్ఘాలు తీసింది.

ఒళ్లు మండింది సుందరికి.

'ఆఫ్టాల్! దీనిక్కూడా తను లోకువైపోయింది' పళ్లునూరుకుంది కసిగా.

అయితే సుబ్బారావుకీ బోడిగుండు ప్రణాళికేదో లాభసాటిగానే అనిపిస్తోంది.

సుందరి తన కేశ సంరక్షణార్థం చేసే ఖర్చు పూర్తిగా తగ్గిపోవడంతో పర్సు నిండా డబ్బుతో కళకళలాడుతోంది.

'గుండైతే అయ్యింది కాని.. దండగ ఖర్చు తగ్గింది' అనుకుంటున్నాడు సంబరంగా.

ఎంతో ఇష్టంగా గుండు చేయించుకున్న సుందరికి దాన్ని భరించడం మాత్రం కష్టంగానే ఉంది.

తిరిగి జుట్టు పెంచుకోవాలనిపించినా పౌరుషం అడ్డువచ్చి ఆ పని విరమించుకుంది. "కోరి గుండు చేయించుకున్నావుగా! అనుభవించు" అని సుబ్బారావెక్కడ దెప్పిపొడుస్తాడోనని ఆమె భయం.

తన బాధ తీరే తరుణం త్వరలోనే రాబోతోందని తెలియని సుందరి మనసులోనే మథనపడసాగింది.

★ ★ ★

ఆ రోజు సాయంత్రం మార్కెట్‌కెళ్దామని ఇంట్లోంచి బయటికొచ్చింది సుందరి. వాళ్లింటికి కాస్త దూరంలో ఉన్న ఖాళీస్థలంలో క్రికెట్ ఆడుతున్నారు కొందరు కుర్రాళ్ళు.

ఫుల్ టాస్‌లో వచ్చిన బంతిని, సచిన్ లెవెల్‌లో సిక్సర్ బాదాడు ఓ కుర్రాడు. ఆ బంతి గాల్లో తేలివచ్చి రోడ్డుమీద నడుస్తున్న సుందరి గుండును ముద్దెట్టుకుంది.

'టప్'మన్న శబ్దంతో బంతి తలకు తాకగానే మాటా పలుకూ లేకుండా వెనక్కి విరుచుకుపడిపోయింది సుందరి.

గుండుమీద బత్తాయికాయంత బొడిపె కట్టింది. ఆమె అలా పడిపోవడంతో ఆడుకుంటున్న కుర్రాళ్లు బెంబేలెత్తి ఎక్కడ వారక్కడ జారుకున్నారు.

స్పృహ కోల్పోయిన సుందరిని తెలిసినవారెవరో గమనించి సుబ్బారావుకి సమాచారం చేరవేశారు.

అతడు హుటాహుటిన పరుగెత్తుకొచ్చి ఆమెను హాస్పిటల్‌కి తీసుకెళ్లాడు. డాక్టర్స్ ఆమెను పరీక్షించి, తలకు బలమైన గాయం తగిలిందని, దానివలన చిన్న మెదడు దెబ్బతినే అవకాశం లేకపోలేదని, స్కానింగ్ తీసి చూస్తేగాని ఏ విషయం చెప్పలేమని అన్నారు.

సుబ్బారావు గుండెలు గుబగుబలాడాయి. తలకు తగిలిన గాయం వలన ఆమె పిచ్చిదైపోతుందేమోనన్న భయం అతడిని వణికించింది.

ఆమెకు తెలివొస్తుందో లేదోనని హడలి చచ్చిన సుబ్బారావు, మెల్లగా ఆమె కళ్లు తెరవడం చూసి ఆనందపరవశుడైనాడు.

మరోసారి ఆపదమొక్కులవాడు గుర్తొచ్చాడు.

"తలమీద తగినంత జుట్టులేకపోవడం వలన దెబ్బ బలంగా తగిలింది. ప్రస్తుతానికి ప్రమాదం లేనట్టే. కానీ ఒక ఆరు నెలలపాటు మందులు వాడుతూ చాలా జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే మతి చలించే అవకాశం ఉంది" హెచ్చరించారు స్కానింగ్ రిపోర్ట్ చూసిన డాక్టర్స్.

బేజారైపోయింది సుందరి "ఇప్పుడెలాగండీ. మీరు వద్దొద్దని వారిస్తూన్నా వినకుండా కోరి మరీ గుండు చేయించుకున్నాను. పైగా అదే ఫ్యాషన్ అని భ్రమించి తలమీద ఎటువంటి రక్షణా ధరించలేదు. ఏడుకొండలవాడు శపించి ఉంటాడు నన్ను" అంది వెక్కుతూ.

"ఛ..ఛ.. ఆయన అజ్ఞానులను క్షమిస్తాడు లేవే! ఇకనైనా 'ఫ్యాషన్' అంటూ వెర్రిపోకడలు పోవడం మానుకో. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు ఇతరులను అనుకరించడం అంత ఆరోగ్యదాయకం కాదు. ఇక మీదట బుద్ధిగా నడుచుకో. నీకు చక్కగా నయమైపోతుంది" సమయం దొరికింది కదాని మెత్త మెత్తగా చీవాట్లు పెడుతూ అన్నాడు సుబ్బారావు.

హాస్పిటల్ గది గోడపై ఉన్న వెంకటేశ్వరుడి క్యాలెండర్‌కి నమస్కరించుకుని టప టప లెంపలు వాయించుకుని "అలాగేనండీ" అంది సుందరి దీనవదనంతో.

'బుర్ర బొప్పికడితే కట్టింది గాని.. బుద్ధొచ్చింది దీనికి' అనుకున్నాడు సుబ్బారావు మహదానందంగా.

అయితే సుందరి బుర్రకి తగిలిన దెబ్బ మరీ అంత ప్రమాదకరం కాదనీ, ఆమెకి పట్టిన 'ఫ్యాషన్ పిచ్చి' వదల్చడానికి, సుబ్బారావే డాక్టర్‌ని బ్రతిమలాడి అలా చెప్పించాడన్న సంగతి ఆమెకెప్పటికీ తెలియదు.

మొత్తానికి కథ సుఖాంతమయ్యింది. అది చాలు మనకి.

○



## జలపుష్పాలను ఇష్టపడే కొయినా!

ఎగ్, ఫిష్ అసలు నాన్ వెజ్జే కాదని వాదించేవాళ్లున్నారు. ఫిష్ అంటే జలపుష్పాలు కాబట్టి అవి వెజిటేరియనే అంటారు ఇంకొంతమంది. ఎవరెలా అన్నా ఏమైనా కానీ బాలీవుడ్ భామ కొయినా మిత్రా మాత్రం చేపల్ని రోజూ తింటుందిట. చేపలలో 'ఇ' విటమిన్ పుష్కలంగా వుంటుంది గనక అది శరీరా కాంతిని పెంచుతుందిట. అందుకనే ప్రతి రోజూ రాత్రి పూట భోజనంలో కచ్చితంగా చేపల కూర వుండేలా చూసుకుంటుందిట కొయినా.